డిజిట్-మెరిట్



# 33,443.14

కోట్ల రూపాయలు

సామాజిక సంక్షేమం కోసం కిందటేడాది తెలంగాణ సర్కారు కేటాయించిన నిధులు ఇవి. గుజరాత్ కంటే మన కేటాయింపులు 5 రెట్లు ఎక్కువ.


థర్డ్ అంపైర్



ఒక సమస్యను అర్థం చేసుకొని, ప్రజల భాషతో దానిని ప్రజల్లోకి తీసుకుపోయినటువంటి ఏకైక నాయకుడు కేసీఆర్. ప్రజల నుడికారంలో పోగలిగినటువంటి రాజకీయ నాయకుల్లో ఒకే ఒక్కడు ఆయన.

▪ దివంగత ప్రొఫెసర్ జయశంకర్

థౌజండ్ వాలా..




కౌంట్ డౌన్ 21

హైదరాబాద్ | గురువారం 9 నవంబర్ 2023 నమస్తే తెలంగాణ

# తెలంగాణ జైత్రయాత్ర 2023

www.ntnews.com

I



## రైతు శక్తి సంఘటితం

అసంఘటితంగా ఉన్న రైతులను సంఘటితం చేసే ఉద్దేశంతో రైతువేదికలను ఏర్పాటు చేశాం. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ కూడా రైతులకు వేదికల్లేవు. రైతులకు ఓ ప్రత్యేకమైన వ్యవస్థ లేదు. మనందరికీ అన్నం పెట్టే రైతన్నలు అందరూ కూర్చుని మాట్లాడుకునేందుకు ఒక చోటు లేదు. ఆ పరిస్థితి ఉండొద్దని రైతువేదికలకు రూపకల్పన చేశాం. రైతులంతా ఇక్కడ వాళ్ల కష్టనష్టాలు మాట్లాడుకుంటున్నారు. పంటలు, సాగు విధానాల గురించి చర్చించుకొని సమష్టి విజయాలు సాధిస్తున్నారు.

▪ కేసీఆర్

పొరుగింటి కష్టం



# కాంగ్రెసోళ్లు పొట్టమీద కొట్టిండ్రు

## కర్ణాటక రైతు కూలీల మాట

ఆ పార్టీకి ఓటేసి పాపం చేశామంటున్న పొరుగు రైతులు

దేవరుప్పల మండలంలో పత్తి ఏరుతున్న కూలీలు

కరెంటు లేక తమ పొలాలు ఎండిపోయాయని ఆవేదన

ఉపాధి కరువై తెలంగాణకు వలస బాట

ఎన్నో ఆశలతో చూపుడు వేలుకు సిరా చుక్క అంటించుకున్నారు. ఆ ఇంకు చుక్క ఆరక ముందే.. ఐదువేళ్ల కాంగ్రెస్ చెయ్యి గుర్తుకు ఓటేశారు. పోలింగ్ నాడు వేలుకు అద్దిన ఇంకు రంగు రూపుమాపకముందే.. కన్నడిగులకు కష్టకాలం మొదలైంది. భారీ గ్యారంటీలు నమ్మిన బడుగు జీవుల బతుకులకు ఆరు మాసాలు గడవకముందే వారంటీ ఎక్స్‌పైర్ అయ్యింది.

కరెంట్ కోతలు మొదలయ్యాయి. చేతికొచ్చిన పంటలు ఆగమయ్యాయి. పత్తి చేను ఎండిపోయింది. మిరప పంట జీవం కోల్పోయింది. వరి వెన్ను విరిగింది. ప్రభుత్వమూ చేతులు ఎత్తేయడంతో ఎవరి సాయమూ అందదని అర్థమయ్యింది. బతుకు సాగేదెలా?

**ఒకనాడు వలస జీవులకు ఆసరాగా నిలిచిన కర్ణాటక రైతులు పొట్టకూటి కోసం భారంగా అడుగులు వేశారు. ఊరి పొలిమేర దాటారు. రాష్ట్రం సరిహద్దు దాటారు. కాంగ్రెస్ పాలనలో ఉన్న తమ రాష్ట్రం కన్నా.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న తెలంగాణ పదిలం అనుకున్నారు. రాయచూర్ జిల్లా నుంచి జనగామ జిల్లా దేవరుప్పల మండలానికి చేరుకున్నారు. ఇక్కడి నల్లకుంట తండాలో గుంపుగా మకాం వేశారు. గంపగుత్తగా పత్తి ఏరే పనిలో నిమగ్నమయ్యారు. అందరూ సన్నకారు రైతులే! వీరందరి మాటా ఒకటే! 'కాంగ్రెస్ మా పొట్ట కొట్టింది. ఆ పార్టీకి మీరు ఓటేసి పచ్చగ ఉన్న తెలంగాణను పాడు చేసుకోవద్దు' అని! ఈ హెచ్చరిక చేస్తున్న కర్ణాటక రైతు కూలీలు 'నమస్తే తెలంగాణ'తో పంచుకున్న అనుభవాలివి..**



ఆరు నెలల కిందట కర్ణాటకలో ఎన్నికల నగారా మోగింది. కమీషన్ల కమలం పార్టీని గద్దె దించాలని ఊరూవాడా బలంగా అనుకుంది. దేశమంతా హస్తవాసి తగ్గడంతో ఎలాగైనా కర్ణాటకలో గెలుపే లక్ష్యంగా శుష్క వాగ్దానాలను గ్యారంటీలుగా ప్రచారం చేసింది కాంగ్రెస్. మత రాజకీయాలతో కర్ణాటక ప్రభను మసకబార్చిన బీజేపీని గద్దె దించాలనీ, ఐదేండ్ల కిందట ఓడించడంతో బుద్ధి తెచ్చుకొని సక్రమంగా పాలిస్తుందనీ నమ్మి హస్తం పార్టీకి అనుకూలంగా తీర్పునిచ్చారు ప్రజలు. కానీ, అధికారం అందుకున్న కాంగ్రెస్ అంతలోనే జనం ఓర్పునకు కఠిన పరీక్ష పెట్టింది. కరెంట్ ఇవ్వలేమని మంత్రులు ఒకరి తర్వాత ఒకరు ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. పంటలు ఎండిపోతున్నాయని మొరపెట్టుకున్నా.. ఐదు గంటలు నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయలేక రైతులను త్రిశంకు స్వర్గంలోకి నెట్టేశారు. చివరికి మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం హామీ కూడా కొత్త షరతులొచ్చాయి. వాటిని భరించలేక... కండ్లముందే ఎండిపోతున్న పంటలను చూసి తట్టుకునే శక్తి లేక... రాయచూరు జిల్లా నుంచి నల్లకుంట తండాకు 20 మందితో కూడిన జట్టు వచ్చింది. ఇక్కడి గిరిజన రైతుల పొలాల్లో పత్తి ఏరుతున్నది.

... ఈటూరి విజయ్‌కుమార్

### మీరు ఆగం కావొద్దు



**కాంగ్రెస్** పార్టీ నిండా మోసం చేసింది. వాళ్లిచ్చిన హామీలన్నీ నమ్మినం. ఓట్ల నాడు చెయ్యి గుర్తుకు ఓటేసినం. ప్రభుత్వం వచ్చాక మా ఆశలన్నీ నీరు గారిపోయినయ్. కరెంటు అస్సలు ఉంటలేదు. సాగునీరు లేక రెక్కల కష్టమంతా నాశనమయ్యింది. మా దగ్గర చాలావరకు చిన్న కమతాలే ఉంటయ్. ఒక ఎకరం, రెండు ఎకరాలు! నాలుగు నెలలు తిప్పలు పడితే.. ఇంత తిండి దొరుకుతుందని ఆశపడ్డం. ఏం లాభం! కాంగ్రెస్ వచ్చినంక కరెంట్ తిప్పలు మొదలైనయ్. కరెంటు రాక, నీళ్లు లేక పొలాలన్నీ ఎండి పోయినయ్. అందరు రైతుల పరిస్థితీ అదే! పని దొరకడం కూడా కష్టమైంది. ఇక లాభం లేదనుకొని ఇంత దూరం వచ్చినం. ఇక్కడ నెల రోజుల పనుంది. ఈ ఊళ్లు చూస్తుంటే ఎంత ముచ్చటగా ఉన్నయో! నీళ్లు దుంకుతున్నయ్. ఇండ్లలోనే కాదు బాయి దగ్గర కూడా 24 గంటలు కరెంటు ఉంటున్నది. ఊరోళ్లతోని మాట్లాడతం కదా! కేసీఆర్ రైతులకు చేస్తున్న మంచి పనులు తెలిసి చాలా ఆశ్చర్యపడ్డ. పంట పెట్టుబడికి పైసలు ఇస్తున్నడట కదా! రైతు బీమా, కల్యాణలక్ష్మి పథకాల గురించి కూడా ఊరోళ్లు అన్నరు. నిండా నీళ్లతో చెరువు ఎంత బాగున్నదో! మావోళ్లు ఇవన్నీ చూసి కేసీఆర్ మొగోడురా అంటున్నరు! ఆయన మా దగ్గర నిలబడితే బాగుండు. ఇప్పటికే మా రాయచూర్‌లో కేసీఆర్ అంటే చాలా క్రేజ్. ఆయనలాంటి సీఎం ఉంటే.. మేం ఇంత దూరం వచ్చేటోళ్లమే కాదు! ఇక్కడ ఎలక్షన్లట కదా! కాంగ్రెస్ ఏవేవో హామీలిస్తుందని విన్నం. అవి నమ్మి ఆ పార్టీకి ఓటేస్తే మా పొట్టకొట్టినట్టే.. మీ బతుకులనూ ఆగం చేస్తది!

- నర్సింహా, మార్కపురం, రాయచూర్ జిల్లా

### పనుల్లేక ఇంతదూరం..



**కూలీ** నాలీ దొరక్క తిండి కోసం అప్పులు చేసినం. అవి తేర్పడానికి తెలంగాణల పత్తి పనికి వచ్చినం. మా ఇంట్లోళ్లు అందరం వస్తం. ఇక్కడ మాకు ఉండటానికి ఇండ్లు ఇస్తరు. ఇక్కడ నెల రోజుల పని ఉంటది. రోజుకు ఒక్క మనిషికి రూ.500 నుంచి రూ.700 సంపాదిస్తాం. ఖర్చులు పోను రూ.50 వేలు సంపాదిస్తాం. మా దగ్గర చేద్దామంటే పంటలు మొత్తం ఎండిపోయాయి. కూలి దొరుకుతలేదు. బతుకుడే కష్టంగా ఉంది. అప్పులు కూడా పుడుతలేవు. తెలంగాణలో చేసినంత పని ఉంది. ఒకటి కాకపోతే ఇంకోటి దొరుకుతది.

- ఆంజనేయ లక్ష్మి, రాయచూర్



### ఆడ ఇచ్చేది ఎనిమిదొందలే

నాకు 70 ఏండ్లు దాటినయ్. ఈ వయసులో కూడా కైకిలి పనికి వచ్చానంటే మా దగ్గర ఎంత తిప్పలున్నయో అర్థం చేసుకోండి. మా దగ్గర పింఛన్ ఎనిమిది వందలే ఇస్తున్నరు. ఇక్కడిచ్చినట్టు మా దగ్గర కూడా రెండువేలు ఇస్తే.. ఈ ముసలితనంలో గింత కష్టం నాకు తప్పుతుండే!

**పింఛన్** సరిపోక, బతుకు దెరువు దారి లేక వలసొచ్చిన. కాంగ్రెస్ పార్టీని గెలిపిచ్చి దండుగ చేసుకున్నం. మాయ మాటలు చెప్పి ఓట్లేయించుకున్నరు. పొద్దాక కరెంటు తీసేస్తున్నరు. రాత్రిపూట కూడా గుడ్డి దీపాలే దిక్కయితున్నయి. ఇక్కడ కరెంట్ పోంగ నేనైతే చూడలే. బోర్లయితే నీళ్లు పోస్తనే ఉన్నయి. తెలంగాణలో కేసీఆర్ బాగా చేస్తుండని మా దగ్గర చెప్పుకొంటరు. ఇక్కడికి వచ్చాక నిజమనిపిస్తున్నది. ఇక్కడ ముసలోళ్లకు 2,016 పింఛన్ ఇస్తున్నరట. మళ్లీ గెలిచాక పింఛన్ మూడు వేలు చేస్తాన్నడట. మంచినీళ్లయితే చాలా తియ్యగా ఉన్నయి. ఇంటింటికీ నల్లా చూస్తే ఎంత ముచ్చటనిపించిందో! మా దగ్గర ఉప్పు నీళ్లే గతి. పువ్వు పార్టీ వాళ్లను కాదనుకొని కాంగ్రెస్‌కు ఓటేస్తే మా బతుకులు ఇంకా ఆగం చేసినరు. నేనైతే కాంగ్రెస్‌కు ఓటెయ్యొద్దని ప్రచారం చేస్త.

- బింగన్న బజరమ్మ, రాయచూర్

మీమ్ ఫైర్స్



## నువ్ అట్లే అరువ్... జీవితమంత అరుస్తనే ఉంటవ్

**పొలిటికల్** ప్రచారాలకు సెన్సార్ లేదని నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు కొందరు నేతలు. ఈ విషయంలో తెలుగు తమ్ముడైన టీపీసీసీ చీఫ్ రేవంత్ పీహెచ్‌డీ కన్నా పెద్ద పట్టా పుచ్చుకున్నట్టున్నారు. అందుకే, ఎదుటి వ్యక్తి వయసూ, స్థాయిలతో సంబంధం లేకుండా పరుష పదజాలాన్ని ప్రయోగిస్తుంటారు. దిగజారి వ్యాఖ్యలు చేయడంలో ఆయనకు ఆయనేసాటి అనిపించుకుంటున్నారు. మొన్నటికి మొన్న, కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నాల పార్టీ మారుతుంటే ఆపే ప్రయత్నం చేయలేదు సరికదా, పెద్దాయన అని కూడా చూడకుండా తిట్ల దండకం అందుకున్నారు. ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచిన విద్యార్థుల పట్లా ఆయనది అదే యాటిట్యూడ్. విద్యార్థులను తాగుబోతులు, అడ్డామీది కూలీలు అంటూ వ్యాఖ్యానించి తన నోటి దురుసుని ప్రదర్శించారు. పలు సందర్భాల్లో వేదికల మీదే బీప్ సౌండ్ వేయాల్సిన పదజాలాన్ని ప్రయోగిస్తూ ఓటీటీ కంటెంట్‌కు తానేం తక్కువ కాదని నిరూపించుకుంటున్నారు. ఈయనగారి వ్యవహార శైలి ఎక్కడి దాకా పోయిందంటే... తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసి, ఇక్కడి సమాజం పెద్దదిక్కుగా భావించే కేసీఆర్‌పైనా చిల్లర వ్యాఖ్యలకు దిగారు. పత్రికల్లో రాయలేని భాషలో తండ్రి వయసున్న వ్యక్తి గురించి మాట్లాడుతున్నారంటే ఎంత అదుపుతప్పి వ్యవహరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ తరహా పదజాలం ప్రయోగిస్తున్నప్పుడు మరింత ఆవేశపడుతుండటం ఏమిటో అర్థం కాదు! తానేదో గోవింద నామ స్మరణ చేస్తున్నట్టు ఎలుగెత్తి అరవడం రేవంత్‌కు రివాజు. ఇదంతా గులాబీ జెండానే మళ్లీ ఎగురుతుందన్న ఫ్రస్ట్రేషన్ కొద్దేనని ప్రజల మాట. అందుకే 'నువ్ అట్లనే అరువ్... జీవితాంతం అరుస్తనే ఉంటవ్' అంటూ కేసీఆర్ స్టైల్లో జనం రేవంత్‌ను తిట్టుకుంటున్నారు.



▪ హరిత

ఖుల్లం ఖుల్లా

*బరిలో నిలిపేందుకు*
*అభ్యర్థులు మీకు కరువు*
*కులం, మతం కుట్రలతో*
*వేయబోకు దరువు*
*ధరావత్తు దక్కితేనె*
*మిగులుతుంది మీ పరువు*
*ఉట్టి కెగరలేరు కాని*
*అందలానికై పరుగు*

*తొమ్మిదేండ్ల పాలనలో*
*మీరు చేసిన నిర్వాకమేది?*
*సిలిండరు బాదుడేమి,*
*పెట్రోలు ధర మంటలేమి?*
*రూపాయి విలువ*
*రోజుకింత తగ్గుడేమి?*
*గురివింద గుణమేమి,*
*గుండుసున్నా వ్యవహారమేమి?*



... దండమూడి శ్రీచరణ్